| **Date:** 13.3.2021 | **Publication:** Andhra Prabha |
|---|---|
| **Page no.:** 7 | **Edition:** Hyderabad |
| **Headline:** The Need and Importance of Critical Illness Policy | |

## క్రిటికల్ ఇల్‌నెస్ బీమా పాలసీ

# ఎంతో ప్రయోజనకరం




- వైద్య అత్యవసర పరిస్థితుల్లో పాలసీదారుడు కుటుంబానికి అండ
- ఆదాయంపై ప్రభావం పడకుండా వైద్య చికిత్స
- బజాజ్ అలియాన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ టీపీ రామలింగం



**పుణె :** క్రిటికల్ ఇన్‌నెస్ బీమా పాలసీ అవసరం, ప్రాముఖ్యతను బజాజ్ అలియాన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ టీపీ రామలింగం వెల్లడించారు. వైద్య సంబంధిత అత్యవసర పరిస్థితులు ఊహకు అందనివి. ఒక వ్యక్తి జీవితాన్ని నాటకీయంగా రాత్రికి రాత్రే మార్చేయగలవనే ఉద్దేశ్యంతోనే ఈ పాలసీ అవశ్యకతను వెల్లడిస్తున్నానని ఆయన చెప్పారు. కేన్సర్ లాంటి వైద్య అత్యాయిక పరిస్థితి తలెత్తితే తమని తాము, కుటుంబ సభ్యుల్ని సంరక్షించుకునేందుకు సరైన మార్గంలో పయనిస్తున్నామా లేదా అంశాలపై అవగాహన కలిగివుండడం ఎంతో ముఖ్యమని ఆయన సూచించారు. గుండెపోటు, కేన్సర్, శాశ్వత పక్షవాతం మొదలయిన క్రిటికల్ ఇల్‌నెస్(తీవ్రమైన వ్యాధులు) భారీ వైద్య ఖర్చులకు దారితీస్తాయి. కుటుంబ ఆర్థిక పరిస్థితిపై కూడా తీవ్రంగా ప్రభావం చూపుతాయి. అందువల్ల ప్రతి వ్యక్తి వారి సమగ్ర ఆరోగ్య బీమా పాలసీకి అదనంగా క్రిటికల్ ఇల్‌నెస్ బీమా పాలసీని తప్పక కలిగివుండాలని ఆయన పేర్కొన్నారు. కాగా క్రిటికల్ ఇల్‌నెస్ బీమా పాలసీకి సంబంధించిన ఆయన ఈ క్రింది విధంగా సూచనలు చేశారు.

### ఇవి తప్పనిసరి

ఇతర పాలసీ లాగానే క్రిటికల్ ఇల్‌నెస్ బీమా పాలసీ బీమా కొనుగోలు చేసేటప్పుడు దాని నియమనిబంధ నలను చదవాలి. పాలసీ కింద కవర్ చేయబడిన జబ్బుల జాబితాను అర్థం చేసుకోవాలి. ప్రీ-పాలసీ వైద్య పరీక్ష అవసరమో కాదో తెలుసుకోవాలి. ఈ పాలసీ వార్షిక ప్రతిపాదిక, ధీర్ఘకాల ప్రాతిపదికన సంబంధిత బీమా చేస్తున్న కంపెనీతో అందుబాటులో ఉన్న ఆప్షన్లపై ఆధారపడి అందులో ఉంటుంది. సర్వైవల్ వ్యవధి అనే మరొక షరతును కూడా బీమా చేసే వారు కలిగివుం టారు. ఇందులో క్లెయిమ్ చేయడానికి జాబితాగా ఇవ్వబడిన జబ్బుతో రోగనిర్ధారణ చేయబడిన తర్వాత నిర్దిష్టమైన రోజుల వరకు బీమా చేయబడిన వ్యక్తి జీవించి ఉండాలి. అయితే ఈ షరతు బీమా చేసే కంపెనీలను మారవచ్చు. కాగా గౌరవమైన వ్యక్తిత్వంతో జీవించడం లో సహాయపడడం బీమా పాలసీ దేనిదైనా ఉద్దేశ్యం. క్రిటికల్ ఇల్‌నెస్ బీమా పాలసీ దిగులు పడకుం డా జీవించడానికి, పాలసీదారుడు కోలుకోవ డంపై దృష్టిపెట్టేలా పాలసీ సహాయపడుతుంది. ఒక ప్రాణాంతకమైన వ్యాధి చికిత్స ఖర్చులతో మీ జీవితంలో ఆదా చేసుకున్న కరిగిపోకుండా ఉంటుంది. క్లిష్ట పరిస్థితులతో వైద్య చికిత్సకు, కుటుంబానికి అండగా ఉండటానికి క్రిటికల్ వెల్‌నెస్ పాలసీ ఎంతోగానో ఉపయుక్తంగా ఉంటుంది. కాబట్టి సమగ్ర ఆరోగ్య బీమా పాలసీతోపాటు క్రిటికల్ ఇల్‌నెస్ బీమా పాలసీ కలిగివుండడం ఎంతో ముఖ్యమని తాను భావిస్తున్నానని టీపీ రామలింగం తెలిపారు.

### ఇవీ నిబంధనలు

- క్రిటికల్ ఇల్‌నెస్ బీమా పాలసీ కింద జిబితాగా ఇవ్వబడ్డ జబ్బుతో పాలసీదారుడు రోగనిర్ధారణ చేయబడితే అతడు/ఆమె క్లెయిమ్ చేయడానికి అర్హత ఉంటుంది. అయితే ఈ వ్యాధుల జాబితా వేర్వేరు బీమా సంస్థల్లో వేర్వేరుగా ఉంటుంది.
- ఆసుపత్రి ఖర్చులను సమగ్ర ఆరోగ్య బీమా పాలసీ చెల్లిస్తే.. పాలసీలో జాబితాగా ఇవ్వబడిన జబ్బుతో రోగనిర్ధారణ చేయబడితే క్రిటికల్ ఇల్‌నెస్ బీమా పాలసీ బీమా చేయబడిన డబ్బును బట్టి ఏక మొత్తాన్ని పాలసీదారుడికి అందజేస్తుంది. అందువల్ల ఈ పాలసీ ప్రయోజన పాలసీగా అందరికీ ఉపయుక్తంగా ఉంది. ఉదాహరణకు.. రూ.10 లక్షలకు బీమా చేయబడిన క్రిటికల్ ఇల్‌నెస్ బీమా పాలసీ కలిగివున్న పాలసీదారుడు కేన్సర్‌తో రోగనిర్ధారణ చేయబడ్డారు. ఆయన ఆసుపత్రి ఖర్చులు రూ.10 లక్షలు అయ్యాయి. పాలసీ కింద కేన్సర్ కనుక జాబితాగా ఇవ్వబడిన జబ్బు అయినట్లయితే.. ఆసుపత్రి ఖర్చులతో సంబంధం లేకుండా బీమా చేసిన కంపెనీ పాలసీదారునికి నేరుగా రూ.10 లక్షలను చెల్లిస్తుంది. వాస్తవానికి క్లెయిమ్ చేయడానికి పాలసీదా రుడు ఆసుపత్రిలో చేరడం తప్పనిసరి కాదు. పాలసీదా రుడు విచక్షణ ప్రకారం డబ్బును వినియోగిం చుకోవచ్చు.
- క్రిటికల్ ఇల్‌నెస్ బీమా పాలసీ కింద క్లెయి మ్ చేసుకునే ప్రక్రియ చాలా తేలికైనది. చేయవలసి నదల్లా రోగనిర్ధారణ రిపోర్టును అందజేయడమే.